St 1 Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 3 సంచిక : 95 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 10 ఏప్రిల్ 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 95 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Friday 10 April 2026 PAGES : 8 PRICE : 3/-

## తండ్రి ఆచూకీ తెలియకముందే.. సీఎం పదవి కోసం సంతకాల సేకరణ: జగన్‌పై అచ్చెన్నాయుడు ఫైర్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 09)

దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయిన సమయంలో జగన్ ఎక్కడ ఉన్నారో చెప్పాలని ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి అచ్చెన్నాయుడు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ వైపు వైఎస్ ఆచూకీ తెలియక అందరూ ఆందోళన చెందుతుంటే సీఎం పదవి కోసం పాకులాడుతారా? అని ప్రశ్నించారు. ఏం జరిగిందో నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం ▶మిగతా 2లో

## ఈసారి బెంగాల్ అంతటా 'నందిగ్రామ్' ఫలితమే: మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 09)

పశ్చిమబెంగాల్‌లోని హల్దియాలో ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ(వీశీఆఱ) పాల్గొన్నారు. ఈసందర్భంగా మోదీ మాట్లాడుతూ తృణమూల్ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. 5ఏళ్ల క్రితం నందిగ్రామ్‌లో మమతా బెనర్జీ ఓటమిని గుర్తు చేస్తూ.. ఈసారి బెంగాల్ అంతటా అదే ఫలితం వస్తుందని ధీమా వ్యక్తంచేశారు."బెంగాల్ మార్పును కోరుకుంటోంది. ఈ క్రమంలో భాజపా(దీజీూ) భారీ విజయాన్ని మనం తప్పకుండా చూస్తాం. నందిగ్రామ్‌లో 5ఏళ్ల క్రితం ఏం జరిగిందో ఇప్పుడు.. ▶మిగతా 2లో

## మీడియాపై ఏ పార్టీ దాడి చేసినా నేను ఖండిస్తా వెంకయ్యనాయుడు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 09)

మీడియా స్వేచ్ఛ, మాతృభాష ప్రాముఖ్యతపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. చిత్తూరులోని ఎస్వీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళా కళాశాల స్నాతకోత్సవంలో పాల్గొన్న ఆయన, నూతన వసతి గృహాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఇటీవల మీడియా సంస్థలపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో ఆయన స్పందిస్తూ... వార్తల్లో అసత్యాలు ఉంటే శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని, కానీ భౌతిక దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యలను ఏ రాజకీయ పార్టీ చేసినా తాను తీవ్రంగా ▶మిగతా 2లో

## నీలాంటి సైకోలు వెయ్యి మంది అడ్డుపడ్డా

# అమరావతి నిర్మాణం ఆగదు

## జగన్ పై చంద్రబాబు ఫైర్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 09)

బాపట్ల జిల్లా వేమూరులో నిర్వహించిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇదే వేదిక నుంచి గత ప్రభుత్వ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ వంటి సైకోలు ఎంతమంది వచ్చినా అమరావతి నిర్మాణం ఆగదని స్పష్టం చేశారు. అటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన తమ ప్రభుత్వ దార్శనికతను ప్రజలకు వివరించారు. అధికారుల పనితీరును సమీక్షిస్తూనే, వేమూరు నియోజకవర్గానికి పలు అభివృద్ధి పథకాలను మంజూరు చేశారు.



**భూ హక్కుపై తిరుగులేని భరోసా**

భూమి అనేది ఆస్తి మాత్రమే కాదని, ప్రతి ఒక్కరి జీవనాధారం, గౌరవం, భద్రత అని చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వం ప్రజల భూములపై కన్నేసి, రికార్డులను తారుమారు చేసి, గ్రామాల్లో భూవివాదాలకు తెరలేపిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ సమస్యల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందని తెలిపారు.

"ప్రజల ఆస్తులకు భద్రత, జీవితాలకు భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 2027 మార్చి నాటికి రాష్ట్రంలో కోటి 12 లక్షల పట్టాదారు పాస్‌పుస్తకాలను పకడ్బందీగా అందించే బాధ్యత తీసుకుంటున్నాం" అని ప్రకటించారు. కరెన్సీ నోట్లకు వాడే టెక్నాలజీనే కొత్త పాస్‌బుక్‌లకు వాడుతున్నామని, బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్, డిజిటల్ లాక్ వంటి సదుపాయాలతో వీటిని ఎవరూ తారుమారు చేయలేరని భరోసా ఇచ్చారు. మూడు దశల్లో ఈ-కేవైసీ ద్వారా యజమానిని నిర్ధారించుకున్న తర్వాతే పాస్‌బుక్‌లు ఇస్తున్నామని, ఈ ప్రక్రియలో ఒక్క రూపాయి కూడా అవినీతికి ఆస్కారం లేకుండా చూస్తున్నామని వివరించారు. ▶మిగతా 2లో

## అమరావతికి అండగా కేంద్రం మరో నిర్ణయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 09)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.



అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ (కేంద్ర సచివాలయం) నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసింది. సుమారు రూ. 2534 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ భారీ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ను కేంద్ర ప్రజా పనుల విభాగం (సీపీడబ్ల్యూడీ) కేంద్ర కేబినెట్ ఆమోదానికి పంపింది. ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించి, నిర్మాణం పూర్తయితే అమరావతి కేంద్రంగా ▶మిగతా 2లో

## అప్పుడు రుషికొండ మింగేశారు.. ఇప్పుడు మావిగన్ జోకర్‌గా మిగిలారు: షర్మిల

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 09)

వారసులమని చెప్పుకొనే జగన్ కేవలం వైయస్సార్ పేరును మాత్రమే వాడుకున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. వైఎస్ఆర్ ఆశయాలకు జగన్ వారసులు కాలేదని ఎద్దేవా



చేశారు. వైఎస్ఆర్ భావజాలం ఉంటే జలయజ్ఞం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు.

"వైఎస్ఆర్ వ్యతిరేకించిన భాజపాకి దత్తపుత్రుడిగా ఎందుకు మారారు? ఎస్సీలు, క్రైస్తవులపై దాడులు జరుగుతుంటే మౌనంగా ఎందుకున్నారు? మూడు రాజధానుల పేరుతో రుషికొండ మింగేసి ప్యాలెస్‌లు కట్టారు. ఇప్పుడు 'మావిగన్ జోకర్'గా మిగిలారు. 'మాట తప్పం మడమ తిప్పం' అనే వైయస్సార్ లైన్ వాడుకోవడం తప్పిస్తే.. పూర్తి మద్యపాన నిషేధమని మాట ఇచ్చి, కల్తీ మద్యం ▶మిగతా 2లో

## ఇంధన కొరత ఆందోళనలు.. గల్ఫ్ దేశాలకు కేంద్ర మంత్రులు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఏప్రిల్ 09)

అమెరికా- ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుది రినప్పటికీ.. దేశీయంగా ఇంధన కొరతపై ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురీ ఖతార్ పర్యటనకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. హర్దీప్ సింగ్ పురీ ఈరోజు, రేపు ఖతార్‌లో పర్యటించనున్నట్లు సంబంధిత శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆయన పర్యటనకు సంబంధించి స్పష్టమైన కారణాన్ని మాత్రం వెల్లడించలేదు. కాగా.. ఇరాన్ ప్రతీకార దాడులకు గురైన గల్ఫ్ దేశాల్లో ఖతార్ కూడా ఒకటి. ఈ దాడుల నేపథ్యంలో ఎల్ఎన్‌జీ ఉత్పత్తి, ఎగుమతులను ఖతార్ అధికారులు నిలిపివేశారు. తాజాగా కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో ఉత్పత్తులను పునఃప్రారంభించాలని అక్కడి అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, భద్రతా కారణాల దృష్ట్యా పరిమిత కార్యకలాపాలే నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు అధికార వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హర్దీప్ సింగ్ పురీ ఖతార్‌కు వెళ్తుండటం ప్రాధాన్యం సంతరించుకొంది.

**యూఏఈకి జైశంకర్..**

భారత విదేశాంగ మంత్రి జై శంకర్ కూడా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) పర్యటించేందుకు ▶మిగతా 2లో

## మావిగన్ కామెడీ అయిపోయింది... ఆ పేరు చెప్పగానే జనాలు నవ్వుకుంటున్నారు: అనిత



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 09)

ఆంధ్రప్రదేశ్ హోం మంత్రి వంగలపూడి అనిత వైసీపీపై మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. ఏలూరులో నూతనంగా నిర్మించిన మహిళా పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించిన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.జగన్ ప్రతిపాదించిన 'మావిగన్' అంశంపై అనిత వ్యంగ్యంగా స్పందించారు. "మావిగన్ పేరు పెద్ద కామెడీ అయిపోయింది. ఆ పేరు ఎత్తితేనే ప్రజలు నవ్వుకుంటున్నారు" ▶మిగతా 2లో

## త్వరలో 5 కిలోల సిలిండర్లు.. కిరోసిన్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఏప్రిల్ 09)

ఎల్‌పీజీ ఏజెన్సీలతో సంయుక్త కలెక్టర్లు నిత్యం సమీక్షించాలని.. ప్రజలను ఇబ్బంది పెడుతూ గ్యాస్ సిలిండర్లను పక్కదారి పట్టిస్తున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. 'గ్రామీణ ప్రాంతాల్లో సిలిండర్ల డెలివరీలో జాప్యం జరుగుతోంది. బుకింగ్స్, డెలివరీలను రోజూ అప్‌డేట్ చేసే వ్యవస్థ అందుబాటులోకి రావాలి' అని చెప్పారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా, రబీ ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై బుధవారం ఆయన కమిషనరేట్ నుంచి జిల్లాల సంయుక్త కలెక్టర్లు, పౌరసరఫరాలశాఖ అధికారులు, ఆయిల్ సంస్థలు, గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. 'గ్యాస్ కొరతను అధిగమించేందుకు కేంద్రం 5 కిలోల సిలిండర్ల పంపిణీకి చర్యలు తీసుకుంటోంది. అవసరమైనవారికి వీటిని మార్గదర్శకాల ప్రకారం పంపిణీ చేయాలి. కిరోసిన్ సరఫరాకు కూడా కేంద్రం సిద్ధంగా ఉంది. పాడేరు వంటి ప్రాంతాల్లో కిరోసిన్ అవసరం ఉంటుంది. ఇంకా ఎక్కడెక్కడ అవసరమో గుర్తించి పంపిణీకి చర్యలు తీసుకోవాలి' అని సూచించారు. ఖరీఫ్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం సేకరించామని.. రబీలోనూ అదే స్ఫూర్తి కొనసాగించాలని మంత్రి మనోహర్ అధికారులను కోరారు. 'అకాల వర్షాలు పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ధాన్యం సేకరణకు చర్యలు తీసుకోవాలి. రైతులకు ఇబ్బంది రాకూడదు' అని పేర్కొన్నారు.

# నీలాంటి సైకోలు వెయ్యి మంది అడ్డుపడ్డా అమరావతి నిర్మాణం ఆగదు

**గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు**

గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అన్ని విధాలా సర్వనాశనమైందని చంద్రబాబు మండిపడ్డారు. రాష్ట్ర విభజన కంటే దారుణమైన పరిస్థితులు గత ప్రభుత్వ హయాంలో నెలకొన్నాయని అన్నారు. "ఆడబిడ్డలకు రక్షణ లేదు, మాట్లాడాలంటే భయం. పరిశ్రమలు పారిపోయాయి, వ్యవస్థలన్నీ విధ్వంసమయ్యాయి" అని విమర్శించారు. తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, వివేకానందరెడ్డి హత్య కేసులో తనను ఇరికించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. "బాబాయిని చంపేసి ఆ నేరాన్ని నా మీద వేసి, నా చేతిలో కత్తి పెట్టి నరకాసుర రక్త చరిత్ర అంటూ వారి పత్రికలో రాశారు. ఇలాంటి పగటి వేషాలతో ప్రజలను ఏమార్చి గెలిచారు" అని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీని ఒక 'సైకో పార్టీ'గా అభివర్ణించిన ఆయన, ప్రతిపక్షంలో ఉన్నా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇలాంటి రాజకీయాలు రాష్ట్రానికి ప్రమాదకరమని హెచ్చరించారు.

**అమరావతి మనందరి రాజధాని**

అమరావతి నిర్మాణంపై తనకున్న నిబద్ధతను చంద్రబాబు పునరుద్ఘాటించారు. 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 33 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇస్తే, గత ప్రభుత్వం రాజధానిని నాశనం చేసిందని విమర్శించారు. అమరావతి రైతులు, మహిళలు పడిన కష్టాలను గుర్తుచేసుకున్నారు. "అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధాని అని నిన్ననే కేంద్ర ప్రభుత్వం రాజముద్ర వేసింది. అయినా ఇంకా మూడు ముక్కలాట అంటున్నారు. నీలాంటి వెయ్యి మంది సైకోలు అడ్డుపడ్డా అమరావతి నిర్మాణం ఆగదు" అని చంద్రబాబు సవాల్ విసిరారు. అమరావతి కేవలం రాజధానే కాదని, హైదరాబాద్ తరహాలో సంపద సృష్టించే కేంద్రమని, దానిని పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును కూడా గత ప్రభుత్వం గోదావరిలో కలిపేసిందని, వేల కోట్లు ఖర్చు చేసి దాన్ని మళ్లీ గాడిన పెట్టి, గోదావరి పుష్కరాలలోగా పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు.

**అధికారులకు క్లాస్.. అభివృద్ధిపై ఫోకస్**

ఈ సభలోనే చంద్రబాబు అధికారుల పనితీరుపై సమీక్ష నిర్వహించడం విశేషం. వేమూరు నియోజకవర్గంలో ఆర్టీసీ, బీసీ సంక్షేమ హాస్టళ్లు, ఇరిగేషన్ వంటి శాఖలు రాష్ట్ర సగటు కన్నా మెరుగ్గా పనిచేస్తున్నాయని అభినందించారు. అదే సమయంలో, రేషన్ పంపిణీ, వ్యవసాయం, మధ్యాహ్న భోజన పథకం, రోడ్లు, ఇసుక సరఫరా వంటి అంశాల్లో వెనుకబడిన అధికారులను వేదికపైనే నిలదీశారు.

"ఇసుక ఉచితంగా ఇస్తుంటే, మీరు ప్రజలకు అందించకుండా చెడ్డపేరు తెస్తే ఎలా?" అని మైనింగ్ అధికారిని ప్రశ్నించారు. పనితీరు బాగోలేని శాఖలు వెంటనే గాడిన పడాలని, ప్రజలకు సేవ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మరోవైపు, రాబోయే ఐదేళ్లలో 20 లక్షల కోట్ల పెట్టుబడులతో 23 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని, సూర్యలంక బీచ్‌ను ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

**వేమూరుకు వరాల జల్లు**

సభ ముగింపులో వేమూరు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పలు వరాలు ప్రకటించారు. బ్రాహ్మణ కోడూరు, కొల్లూరు వద్ద హైలెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి రూ. 25 కోట్లు, బట్టిప్రోలు–పెసర్లంక రోడ్డుకు రూ. 2 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. లంక గ్రామాల్లో భూమి కోతను నివారించేందుకు రూ. 2.54 కోట్లతో గ్రోయిన్‌ల నిర్మాణం చేపడతామన్నారు. వేమూరులో కొత్త ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు, మూతపడిన జంపని షుగర్ ఫ్యాక్టరీ స్థలంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు కూడా హామీ ఇచ్చారు. వరద నష్టపరిహారం బకాయిలను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్‌ను ఆదేశించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే నంబర్ 1 రాష్ట్రంగా, తెలుగు జాతిని ప్రపంచంలోనే

**మొదటి పేజీ తరువాయి**

అగ్రగామి జాతిగా నిలబెట్టడమే తన లక్ష్యమని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

# తండ్రి ఆచూకీ తెలియకముందే.. సీఎం పదవి కోసం సంతకాల సేకరణ: జగన్‌పై అచ్చెన్నాయుడు ఫైర్

సంతకాల సేకరణ చేస్తారా? అని విమర్శించారు. "అప్పుడు రిలయన్స్ ఏజెన్సీలపై దాడి చేయించారు. మళ్లీ అదే రిలయన్స్‌ను మంచి చేసుకుని రాజ్యసభ స్థానాలిచ్చారు. చాలామంది సీనియర్ నాయకులు అనేక రకాలుగా మాట్లాడారు. వైఎస్ మృతి వెనుక జగన్ హస్తం ఉందని సాక్షాత్తూ బొత్సనే మాట్లాడారు. సభ్య సమాజంలో ఎవరూ ఇలాంటి పనులు చేయరని అనుకున్నాం. ఒక సైకోకు పదవీ వ్యామోహం వస్తే.. ఆ పదవి కోసం ఏమైనా చేస్తారు. తండ్రి మరణాన్ని సానుభూతిగా మలచుకుని ఎలా ప్రవర్తించారో చూశాం. తండ్రి మరణం నిర్ధరణ కాకముందే సీఎం పదవి కోసం సంతకాలు ఎలా సేకరించారో చూశాం" అని అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు.

# ఈసారి బెంగాల్ అంతటా 'నందిగ్రామ్' ఫలితమే: మోదీ

భవానీపుర్‌తో పాటు మొత్తం బెంగాల్‌లోనూ అదే ఫలితం వస్తుంది. ఇవి సాధారణ ఎన్నికలు కావు. అభివృద్ధికి, బెంగాల్ చరిత్రను తిరగరాయడానికి ఎంతగానో తోడ్పడతాయి. భారత్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందినప్పటికీ టీఎంసీ ప్రభుత్వం బెంగాల్ అభివృద్ధి విషయంలో అడ్డుపడుతోంది. ప్రైవేటు సెక్టార్లలో సామాన్యులను ఉద్యోగాల నుంచి తొలగించి చొరబాటుదారులకు అవకాశం కల్పిస్తోంది. భాజపా అధికారంలోకి రాగానే రాజ్యాంగం ప్రకారం టీఎంసీ చేసిన మోసాలను బయటకు తీస్తాం. బెంగాల్ యువతకు వ్యతిరేకంగా తృణమూల్ చేసిన పాపాలు వందేళ్లు గడిచినా తొలగిపోవు" అని మోదీ వెల్లడించారు.

**డబుల్– ఇంజిన్ సర్కార్**

"ఒక్కసారి డబుల్– ఇంజిన్ సర్కార్ అధికారంలోకి రాగానే కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ఇక్కడ అమల్లోకి వస్తాయి. అవి ప్రతిఒక్కరికీ ఉపయోగపడేవే. బెంగాల్ ప్రజలకు ఆరు హామీలు ఇస్తున్నాను. భాజపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల భయాలను పూర్తిగా తొలగించి నమ్మకాన్ని కలిగించడంతో పాటు చట్టబద్ధమైన పాలనను కొనసాగిస్తాం.

భాజపా ప్రభుత్వంలో పని చేసే యంత్రాంగం ప్రజలకు కచ్చితంగా జవాబుదారీగా వ్యవహరిస్తుంది. అన్యాయం జరిగిన ఆడబిడ్డల కేసులను రీఓపెన్ చేస్తాం. అవినీతికి సాయం చేస్తున్న చట్టాలను రూపుమాపుతాం. తృణమూల్ ప్రభుత్వంలో కుంభకోణాలు, అవినీతి చేసిన వారందరినీ జైలుకు పంపిస్తాం. అది మంత్రులైనా, వారి వాచ్‌మెన్‌లైనా సరే..శరణార్థులకు రాజ్యాంగం ప్రకారం ప్రత్యేక హక్కులను కలిగిస్తాం. కానీ చొరబాటుదారులను మాత్రం దేశం నుంచి తరిమికొడతాం. ఒక్కసారి భాజపా అధికారంలోకి రాగానే 7వ వేతన కమిషన్‌ను అమల్లోకి తీసుకొస్తాం" అని హామీ ఇచ్చారు.

# మీడియాపై ఏ పార్టీ దాడి చేసినా నేను ఖండిస్తా: వెంకయ్యనాయుడు

ఖండిస్తానని స్పష్టం చేశారు. మాతృభాషను మర్చిపోవడం అంటే అమ్మను మర్చిపోవడమేనని, జన్మనిచ్చిన తల్లిని, ఊరిని, దేశాన్ని ఎప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. సోషల్ మీడియా ఊబిలో పడి సమయాన్ని వృథా చేయవద్దని, చదువుతో పాటు ఆటలకు, యోగాకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాజకీయ వారసత్వానికి తాను వ్యతిరేకినని, అయితే సేవా కార్యక్రమాలు కొనసాగించే కుటుంబాలను ప్రోత్సహిస్తానని వెల్లడించారు. ఆహారపు అలవాట్లను మార్చుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

# అమరావతికి అండగా కేంద్రం మరో నిర్ణయం

వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల కార్యాలయాలన్నీ ఒకే గొడుగు కిందకు రానున్నాయి. పరిపాలనా సౌలభ్యం కోసం అన్ని ఆఫీసులను ఒకేచోట ఏర్పాటు చేయాలనేది ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఈ పరిణామంపై ఏపీ బీజేపీ నేతలు స్పందించారు. రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని వారు తెలిపారు. కీలక ప్రాజెక్టుల ద్వారా అమరావతి అభివృద్ధికి తమ పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. కేంద్ర కేబినెట్ ఆమోదం లభించిన వెంటనే ఈ ప్రాజెక్టు పనులు పట్టాలెక్కే అవకాశం ఉందని, ఇది రాజధాని అభివృద్ధిలో ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.

# అప్పుడు రుషికొండ మింగేశారు.. ఇప్పుడు మావిగన్ జోకర్‌గా మిగిలారు: షర్మిల

అమ్మి "ఓన్లీ క్యాష్" మాఫియా ఎందుకు చేశారు? వైయస్సార్ హయాంలో రాష్ట్రంలోనే ప్రారంభించిన ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తే మౌనంగా ఎందుకున్నారు ? " అని షర్మిల ప్రశ్నించారు.

# మావిగన్ కామెడీ అయిపోయింది... ఆ పేరు చెప్పగానే జనాలు నవ్వుకుంటున్నారు: అనిత

అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం అభివృద్ధి కంటే మాటలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందని, కనీసం ఒక ఫైర్ ఇంజిన్ కూడా కొనుగోలు చేయలేనంతగా ప్రజా భద్రతను నిర్లక్ష్యం చేశారని ఆమె ఆరోపించారు. గతంలో అవగాహన లేని నాయకులు ఇష్టానుసారం వ్యవహరించి కోర్టుల నుంచి చివాట్లు తిన్నారని, కానీ కూటమి ప్రభుత్వం మోదీ, చంద్రబాబు, పవన్ మార్గదర్శకత్వంలో విజ్ఞతతో నిర్ణయాలు తీసుకుంటోందని చెప్పారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను అత్యాధునికీకరించి, మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారు ఎవరైనా చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే కొత్త మహిళా పోలీస్ స్టేషన్లను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. ఏలూరులో ఈ కొత్త పోలీస్ స్టేషన్ ప్రారంభించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# ఇంధన కొరత ఆందోళనలు.. గల్ఫ్ దేశాలకు కేంద్ర మంత్రులు

సిద్ధమయ్యారు. ఈనెల 11–12 తేదీల్లో జై శంకర్ పర్యటన ఉండనున్నట్లు సంబంధిత శాఖ పేర్కొంది. యుద్ధం నేపథ్యంలో ఇరాన్ హర్మూజ్ జలసంధిని మూసివేయడంతో.. భారత్‌లో ఇటీవల ఎల్ఎన్‌జీ కొరతపై ఆందోళనలు వెల్లువెత్తాయి. అయితే, కేంద్రం ఈ ఆందోళనలను కొట్టిపారేసింది. దేశంలో తగినన్ని నిల్వలు ఉన్నాయని, కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారాలు నిరాధారమైనవని స్పష్టం చేసింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 9)**

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారము కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, డాక్టర్ సుజాత అధ్యక్షతన, ఇంగ్లీష్ మాస్టర్ డాక్టర్ ఈ ఎస్పి కుమార్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగము నేడు ప్రపంచవ్యాప్తంగా ఒక తీవ్రమైన సామాజిక, ఆరోగ్య సమస్యగా మారిందని, ఇది కేవలం వ్యక్తికి సంబంధించిన విషయం కాదని, కుటుంబం, సమాజం పై తీవ్ర ప్రభావం చూపుతుంది. మత్తుపదార్థాల వినియోగము, వాడకమును నియంత్రించవలసి నదిగా, ఈ ప్రభావము సమాజం పై ఉందన్నారు. ఇంగ్లీష్ మాస్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం అనేది ఒక క్షణికానందము. దాని కోసం జీవితాన్ని పణంగా పెట్టడకూడదన్నారు. డ్రగ్స్‌ను వాడవద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని, యువత ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని, వీరు దేశానికి సంపదని తెలియజేశారు. హిస్టరీ మాస్టర్ మాట్లాడుతూ ఈ మత్తు పదార్థాలతో ఆరోగ్యకరమైన నష్టాలు, ఆర్థిక సమస్యలు ఉత్పన్నమవుతాయన్నారు. మత్తు రహిత సమాజాన్ని స్థాపించాలని దానికి యువత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి, హక్కులకు చాప చుట్టిన కూటమి ప్రభుత్వానికి అంబేద్కర్ జయంతి జరిపే నైతిక హక్కు లేదు

**దళిత నేత నీలం నాగేంద్రరావు ఆరోపణ**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)**


అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన, దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ సంక్షేమ చట్టాలకు తూట్లు పొడుస్తూ రక్షణ చట్టాలకు చాప చుట్టిన కూటమి ప్రభుత్వానికి అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు జరిపే నైతిక హక్కు లేదని దళిత నేత నీలం నాగేంద్ర ఆరోపించారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన అంటరానితనం నిర్మూలన చట్టాలను దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ, ఎస్టీ చట్టాలకు కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తుంది అన్నారు. అలాగే ఎస్సీ ,ఎస్టీ, బీసీల సంక్షేమం అభివృద్ధి కొరకు ఏర్పరిచిన ఎస్సీ, ఎస్టీ ,బీసీ కార్పొరేషన్లకు రెండేళ్లయిన నిధులు ఇవ్వకుండా అరచేతిలో అమరావతి చూపిస్తుందన్నారు. జగన్ ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ ,బీసీల 27 సంక్షేమ పథకాలను తిరిగి తాము అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన కూటమి ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీ ,బీసీ పథకాలకు పాతర వేసిందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం ఎస్సీ, ఎస్టీ, బీసీల సబ్సిడీ రుణాలకు నోటిఫికేషన్ ఇవ్వలేదన్నారు. రెండవ సంవత్సరం నోటిఫికేషన్ ఇచ్చి నిధులు ఇవ్వకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీల నెత్తిన కూటమి ప్రభుత్వం శట గోపం పెట్టిందన్నారు. దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ప్రవేశపెట్టిన వృద్ధాప్య, వితంతు పెన్షన్లు భూస్వాములు, బడా బాబులు కు ఇవ్వటం తప్ప ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కు టమి ప్రభుత్వం ఒక్క రూపాయి సబ్సిడీ రుణం ఇవ్వలేదన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే వృద్ధాప్య పెన్షన్ ఇస్తామన్నా కూటమి ప్రభుత్వం రెండేళ్ల నుండి ఎస్సీ, ఎస్టీలకు ఇవ్వక పోగా అమరావతి ప్రాంతంలో భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ప్రత్యేక పెన్షన్ ఇస్తుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు కావస్తున్న దళితులకు స్మశాన భూములు కూడా ఇవ్వని కూటమి ప్రభుత్వం విదేశీ కంపెనీలకు ఆదాని, అంబానీ కంపెనీలకు ఎకరా 99 రూపాయలకు భూములిస్తుందన్నారు. అమరావతి నిర్మాణం పేరిట ప్రపంచ బ్యాంకులు, పలు ప్రైవేటు సంస్థల నుండి లక్షల కోట్ల రూపాయలు అప్పులు తెస్తున్న కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే ఎస్సీ ఎస్టీ బీసీ రుణాలకు గ్యారంటీ ఇవ్వకపోవడంతో రెండేళ్ల నుండి ఎన్.ఎస్.సి.ఎఫ్. డి.సి, ఎన్.ఎస్.కె.ఎఫ్. డి.సి, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి. సి.నిధులు రూపాయి కూడా విడుదల కాలేదన్నారు. పార్లమెంటు ఆమోదించిన ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం వరకట్న నిషేధ చట్టంగా మార్చేసిందన్నారు. దళిత మహిళలపై హత్యాయత్నం జరిగిన ఎస్సీ ,ఎస్టీ యాక్ట్ వేయటం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు కూటమి ప్రభుత్వంలో కౌంటర్ కేసులు పెడుతున్నారన్నారు. తుఫాను, యుద్ధాలు వచ్చినా ఆపకుండా ఇవ్వవలసిన ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్ అరుంధతి నక్షత్రంలా మార్చేశారన్నారు. దళిత డీజీపీ స్థాయి అధికారులు పీవీ సునీల్ కుమార్, సునీల్ నాయక్ లను సస్పెండ్ చేసి కక్ష కట్టి వేధిస్తుందన్నారు. అకివీడులో రాముడు గుడి పేరుతో ఆంధ్ర రాజాసింగ్ రఘురామకృష్ణంరాజు మాల పేట పై దాడి చేస్తే రఘురామరాజు పై కేసు పెట్టకుండా దాడికి గురైన పదవ తరగతి చదువుకునే పిల్లలని, మహిళలను మొత్తం 63 మందిపై మత విద్వేష, హత్యాయత్న నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపించిన ఘనత సనాతన కూటమి ప్రభుత్వానిదే అన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ కూడా బాధితులకు ఇవ్వని,స్మశాన భూములు కేటాయించలేని, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయని కనీసం 50 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ పెన్షన్లు ఇస్తామని దళితులను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి అంబేద్కర్ 135వ ఉత్సవాలు జరిపే హక్కు లేదని నీలం నాగేంద్రరావు కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి వివిధ సంఘాల నాయకులు పత్రా బంగారం, మేడికొండ మురళి, దేవరపల్లి గోపి తదితరులు ఉన్నారు.

# విస్తృతంగా పోషణ్ పక్వాడా పై అవగాహన కార్యక్రమాలు



**(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, ఏప్రిల్ 9)**

మండలంలోని పందిళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు అంగన్వాడి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలు, చిన్నారుల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జయకుమార్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టిక ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు జంక్ ఫుడ్ లు అలవాటు చేయకూడదని దానివల్ల వారికి అనారోగ్య సమస్యలతో పాటు ఉబకాయం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. అంగన్వాడీ ద్వారా ఇచ్చే పౌష్టిక ఆహారం పిల్లలకు అందిస్తే వారు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాలు కలిగిన ఆహారాన్ని అందిస్తున్నాయని డాక్టర్ జయ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు లీలావతి, శేషమ్మ, అంగన్వాడి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

10.04.26 శుక్రవారం




## హనుమంత వాహన సేవలో ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 9)

మార్కాపురం పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి హనుమంత వాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ ఊరేగింపు కార్యక్రమానికి మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి వేద ఆశీర్వచనాలు, తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి పశు ప్రదర్శన పోటీలు రైతులను విశేషంగా అలరిస్తున్నాయన్నారు. శుక్రవారం జరగబోయే

4



## పోషణ పక్వాడ కార్యక్రమంతో

# చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయండి

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 9)

పోషణ పక్వాడ కార్యక్రమం ద్వారా చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. స్థానిక కలెక్టరేట్లో గురువారం పోషణ్ పక్వాడ ఉత్సవాల కార్యక్రమాన్ని ఐసీడీఎస్ ఇన్చార్జి పీ డి పద్మావతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ 15 రోజుల (ఏప్రిల్ 9 నుంచి 23వ తేదీ వరకు) ఉత్సవాల కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, లబ్ధిదారులు, స్వయం సహాయక సంఘాలతో పోషణ ర్యాలీలు నిర్వహించి, ప్లకార్డులు, ఆకర్షణీయ నినాదాల ద్వారా ఆరోగ్య సందేశాలను విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. 0 నుంచి 6 సంవత్సరాల చిన్నారులకు జంక్ ఫుడ్, ప్యాకేజ్డ్ ఆహార పదార్థాల ప్రమాదాల పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రోత్సహించేందుకు వంటల పోటీలు సైతం నిర్వహించాలని సూచించారు. పోషణ ప్రాముఖ్యతపై తాతలు, అమ్మమ్మలు కథలు చెప్పడం ద్వారా సమాజ స్థాయిలో పరస్పర అభ్యాసం అనుభవాలు పంచుకోవచ్చున్నారు. దీని ద్వారా చిన్నారుల్లో మానసిక పరిపక్వత వస్తుందని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లల కోసం స్థానికంగా లభ్యమయ్యే పోషకాహారం వంటకాల ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులకు పిల్లల ఆరోగ్యం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు (తరువాయి 4లో...)







# రూ.1200 కోట్లతో 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్

రైతులకు
పీఎం కుసుమ్ ద్వారా
సోలార్ విద్యుత్
వైసీపీ 9 సార్లు ఛార్జీలు పెంచింది...
కూటమి 13 పైసలు ట్రూ డౌన్ చేసింది
బడుగు, బలహీనులపైనా జగన్మోహన్ రెడ్డి కక్ష
సాధింపు
2014-19 ఇళ్ల నిర్మాణ బిల్లులు ఆపేసి
వేధింపులు
ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి
రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 9)

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా రూ.1200 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ యూనిట్లను ఏర్పాటు చేస్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి మండలం, వేలమూరిపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో 120 భవనాలపై నూతనంగా ఏర్పాటు చేసిన సోలార్ రూఫ్ టాప్ ప్యానెల్స్‌ను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అనంతరం సోలార్ పనులు జరుగుతున్న ఎస్సీ కాలనీ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ఒక్క అద్దంకి నియోజకవర్గంలోని సుమారు 6 వేల ఎస్సీ కుటుంబాలకు ఒక్కో ఇంటికి రూ.1.25 లక్షల విలువైన సోలార్ యూనిట్లను పూర్తి ఉచితంగా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త సహకారంతో ఏర్పాటు చేసే దీనికి రూ.80 కోట్ల వరకు ఖర్చువుతుందని తెలిపారు. వేలమూరిపాడు కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. వేలమూరిపాడులోనే 4 సబ్ స్టేషన్లతో పాటు 450 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. దగ్గర దగ్గరగా నాణ్యమైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో రాబోయే 20, 30 సంవత్సరాలు ఇబ్బంది ఉండదన్నారు. తుఫాను, గాలులు వచ్చినా లో ఓల్టేజ్, అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. 3 కేవీ సోలార్ రూఫ్ టాప్ యూనిట్లు ఏర్పాటు చేసుకునే (తరువాయి 4లో...)

# రెండో విడత పొగాకు కొనుగోళ్లను ప్రారంభించిన బోర్డు ఈడి విశ్వశ్రీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

దక్షిణాదిలో రెండో విడత పొగాకు కొనుగోళ్ళను ఒంగోలు పేర్నమిట్ట, త్రోవగుంట రెండు వేలం కేంద్రంలో పొగాకు బోర్డు ఈడి విశ్వశ్రీ ప్రారంభించారు. ముందుగా రెండో వేలం కేంద్రంలో బోర్డు సిబ్బంది రెండో వేలం కేంద్రం పరిధిలోని రైతు సంఘాల ప్రతినిధులు రైతులు సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం తొలిరోజు కొనుగోలను ప్రారంభించారు. సందర్భంగా రైతు సంఘాల ప్రతినిధులు రైతుల సమస్యలను ఈడీ దృష్టికి తీసుకొచ్చారు. తొలిరోజు వేలం కేంద్రంలో కేజీ 250 రూపాయలు రేటు పలికిందని గత సంవత్సరం ప్రారంభంలో 280 రూపాయలు కొనుగోలు చేశారని ఈడీ తెలిపారు ఈసారి మంచి ధరలు వస్తాయని ఆశిస్తున్నామన్నారు గత సంవత్సరం కంటే ఈ ఏడాది నాణ్యమైన బ్రైట్ గ్రేడ్ ఉత్పత్తి అధికంగా వచ్చిందని తెలిపారు ఈ విషయాన్ని ట్రేడ్లు కూడా అంగీకరిస్తున్నారని పేర్కొన్నారు ఇటీవల నిర్వహించిన ట్రేడ్ల సమావేశంలో పరిస్థితులు ఎలా ఉన్నా రైతులకు కష్టం కలగకుండా సాగు ఖర్చుకు తగినట్లుగా ధరలు చెల్లించి కొనుగోలు చేయాలని పోరాటం జరిగిందన్నారు రైతులు లక్ష్యానికి మించి సాగు చేయడం వల్ల అధిక ఉత్పత్తి వచ్చిందని తెలిపారు ప్రతి రైతు పండించిన చివరి కేజీ వరకు కొనుగోలు చేస్తామని మంచి ధరలు వచ్చేలా చూస్తామన్నారు. దక్షిణాదిలో రెండో విడత పొగాకు కొనుగోలు రైతుల్లో ఆందోళనను రేకెత్తించాయి. గతానికి భిన్నంగా గత సంవత్సరం ప్రారంభ ధర కంటే తక్కువ దొరికే పొగాకు కొనుగోలు ప్రారంభం అవ్వడంతో రానున్న కాలంలో కొనుగోళ్లకు ఎలా దారితీస్తాయో అంతుపట్టక రైతుల్లో తీవ్ర ఆవేదన నెలకొంది. గత సంవత్సరం కంటే సాగు ఖర్చులు



4

# ఉత్సాహంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన



### రెండవ రోజు ఎడ్ల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి
### ఎడ్ల బల ప్రదర్శన పోటీలో తలపడుతున్న ఎడ్లు
### ఎడ్ల ప్రదర్శన చూసేందుకు నలుమూలల నుంచి తరలివచ్చిన జనం

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 9)

మార్కాపురంలోని ఎస్వీకేపీ కళాశాల ఆవరణలో బుధవారం ప్రారంభమైన ఒంగోలు జాతి రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు 16 రోజుల పాటు జరగనున్నాయి. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పోటీలను నిర్వహిస్తున్నారు. నాలుగు రోజులు పాటు జరిగే పోటీల్లో ఆరుపళ్ల సైజు, న్యూ కేటగిరీ విభాగం, సీనియర్ విభాగం ఎడ్లు పాల్గొననున్నాయి. స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రెండవ రోజు పోటీలను ప్రారంభించారు. రెండో రోజు మీడియం సైజ్ (న్యూ కేటగిరి) ఎడ్లు పందెంలో పాల్గొన్నాయి. బండను లాగేందుకు ఎడ్లు హోరాహోరీగా తలపడ్డాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మొదటి రోజు 15 జతల ఎడ్లు పోటీల్లో పాల్గొనేందుకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలను తిలకించేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గెలుపొందిన జతలకు రూ. 90,000, 70,000, 50,000, 40,000 ,30,000,20,000,15,000 నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా నిర్వాహకులైన తూర్పువీధి బండ కమిటీని సన్మానించారు.

కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, సాగునీటి సంఘం చైర్మన్ దగ్గుల శ్రీనివా సరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, బీజేపీ అసెంబ్లీ ఇన్చా ర్జి పీవీ కృష్ణారావు, టీడీపీ నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ, పఠాన్ హుసేన్ ఖాన్, తడికమళ్ల బాలుడు, మార్కెట్ శ్రీను, గుంటక వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలా లకు చెందిన నాయకులు పాల్గొన్నారు. మార్కాపురం పట్టణం ఎస్.వి.కె.పి కాలేజీ ప్రాంగణం నందు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవం సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభరాజాముల బల ప్రదర్శనలో మొదటి విజేత జూపల్లి ప్రభాకర్ రెడ్డి గారికి 70 వేల రూపాయలను మొదటి బహుమతిగా అందజేసిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ గారు.లి ఈ కార్యక్రమంలో మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పఠాన్ హుస్సేన్ ఖాన్, జనసేన నాయకులు బెల్లంకొండ గోపి, పిన్నెబోయిన శ్రీనివాసులు, షేక్ ఖాసిం వలి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దొడ్డ రవికుమార్, తోట కృష్ణ, కాకర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## సెన్సెస్ డ్యూటిల నుండి అంగన్వాడీలను మినహాయించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

ఒంగోలు కార్పోరేషన్ పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లకు సెన్సెస్ సర్వే డ్యూటీలు వేశారు. ఈ సర్వే కారణంగా అంగన్వాడీ టీచర్లు స్కూల్లో లేకపోతే అంగన్వాడీ పిల్లలను తల్లితండ్రులు స్కూల్ కి పంపించరు. అంగన్వాడీ ఆయాలు ఒక్కరే స్కూల్ లో ఉన్నందున వారికి వంట పని సరిపోతుంది. దానితో వచ్చిన పిల్లలకు ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. రకరాకాల యాప్ లు ఆయాలు చేయలేరు. కావున అంగన్వాడీల విధులకు ఈ సర్వే ఆటంకం కల్పిస్తుంది. కావున అంగన్వాడీలకు ఈ సర్వే నుండి మినహాయింపు ఇవ్వాలని ఒంగోలు మున్సిపల్ కమీషనర్ కి వినతిపత్రం ఇవ్వడమైనది. ఈ కార్యక్రమంలో ఎపి అంగన్వాడీ వర్కర్స్ , హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధానకార్యదర్శి ఈదర అన్నపూర్ణ, జిల్లా కోశాధికారి కెవి సుబ్బమ్మ, ఒంగోలు ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు టి మహేష్, కార్యదర్శి కె హెమీమాలు పాల్గొన్నారు.

## 10 మందికి లక్ష రూపాయల జరిమానా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం ఒంగోలు ట్రాఫిక్ సీఐ జగదీష్ ఒంగోలులోని సాగర్ సెంటర్లో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ఆవాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మాడిఫైడ్ సైలెన్సర్ (పెద్ద శబ్దాలు వచ్చే సైలెన్సర్లను) వాడరాదని, వాహనదారులందరూ ఎంవి యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ వారు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 10 మందిని గురువారం కోర్ట్ వారి వద్ద హాజరు పరిచామన్నారు. 10 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున రూ.1 లక్ష జరిమానా విధించారని ఒంగోలు ట్రాఫిక్ సీఐ ఎస్ జగదీష్ తెలిపారు. అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ కోటయ్య, ఇతర ట్రాఫిక్ సిబ్బంది ఉన్నారు.

## 800 గ్రాములు గంజాయి, 800 గంజాయి చాక్లెట్లు స్వాధీనం
### ఒకరి అరెస్టు





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఏప్రిల్ 9)

ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ ఏఈఎస్ జనార్దన్‌రావు పర్యవేక్షణలో చీమకుర్తి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం సుకన్య, ఎస్ఐ ఎం నగేష్ వారి సిబ్బందితో అలాగే ఒంగోలు ఎన్ఫోర్స్మెంట్ ఎస్ఐ రాజేంద్రప్రసాద్ వారి సిబ్బందితో కలిసి మండలంలోని బూదవాడ గ్రామంలో గల కర్నూలు రోడ్డుకు కూడి వైపు ఉన్న కరూర్ వైశ్య బ్యాంకు ప్రక్కన గల షాపు నందు ఒడిషా రాష్ట్రంకు చెందిన ప్రశాంత్ అనే వ్యక్తి సదరు అద్దెకు తీసుకుని కిరాణా సరుకులు అమ్మకాలు జరుపుతుంటాడు. అతని స్వంత రాష్ట్రం అయిన ఒడిశా నుండి గంజాయి తీసుకొని వచ్చి బుదవాడ గ్రామంలోని గ్రానైట్ ఫ్యాక్టరీ లో పనిచేసే కార్మికులకు అమ్మకాలు చేస్తున్నాడని సమాచారం రాగా మధ్యాహ్నం సమయంలో తనిఖీలు చేశారు. అతని వద్ద నుండి 800 గ్రాముల గంజాయి, 800 చిన్న గంజాయితో చేయబడిన చాక్లెట్‌ను స్వాధీనపరచుకున్నారు. అతడిని అదుపులోకి తీసుకొని కోర్టు నందు హాజరు పరుస్తున్నట్టు తెలిపారు.

## రూ.1200 కోట్లతో 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్

బీసీ కుటుంబాలకు రూ.98 వేలు, ఓసీ కుటుంబాలకు రూ.78 వేలు సబ్సిడీ లభిస్తుందని మంత్రి వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 1.50 లక్షల బీసీ, ఓసీ కుటుంబాలకు సబ్సిడీ సోలార్ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. పీఎం కుసుమ్ ద్వారా రైతులకు కూడా త్వరలోనే 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. ఈ పనులకు సంబంధించిన టెండర్లు పూర్తయ్యాయని, భూ సేకరణ చేస్తున్నామన్నారు. పీఎం కుసుమ్ పనులు కూడా త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు.

**కక్షలు, వేధింపులతోనే జగన్మోహన్‌రెడ్డి పాలన**

జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఐదేళ్ల వైసీపీ పాలన కక్షలు, వేధింపులు, భారాలతోనే సాగిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. ఐదేళ్లలో 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం వేశారని చెప్పారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడి 25 నెలల్లో ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీ పెంచలేదని మంత్రి గుర్తు చేశారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా రూ.13 పైసలు ట్రూ డౌన్ చేసి, వినియోగదారులు కట్టాల్సిన వందల కోట్ల రూపాయిల భారాన్నికూటమి ప్రభుత్వమే భరించిందన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి స్పష్టం చేశారు. పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేయడంలోనూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పక్షపాతంతో కక్షకట్టిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. 2014-19 మధ్య పేదలు నిర్మించుకున్న ఇళ్లకు బిల్లులు నిలిపివేసి వేధింపులకు గురి చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అటువంటి చెండాలపు, దుర్మార్గపు పనులు చేయదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోని పేదల ఇళ్ల బిల్లులను కూడా కూటమిలో చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. అదే విధంగా అర్హతలున్న, అవసరమైన వారందరకీ కొత్త ఇళ్లను మంజూరు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులతో పాటు కూటమి నేతలు, విద్యుత్, హౌసింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.







### పోషణ పక్వాడ కార్యక్రమంతో
## చిన్నారుల భవిష్యత్తుకు బాటలు వేయండి



అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. ఎన్జీవోలు, ప్రజా ప్రతినిధులను కలుపుకొని గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం ప్రాముఖ్యత వివరించి, వారిలో పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. చిన్నప్పటినుంచే ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించడం ద్వారా భావి భారత సమాజాన్ని నిర్మించవచ్చని వివరించారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, జిల్లా మలేరియా అధికారి కే రాహుల్, మెప్మాసిటీ మేనేజర్ ఎలీషా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నీలోఫర్, ఇతర అంగన్వాడి, సిబ్బంది పాల్గొన్నారు.

## రెండో విడత పొగాకు కొనుగోళ్లను ప్రారంభించిన బోర్డు ఈడి విశ్వశ్రీ





పెరగడంతో పాటు భూమి కవులు ఇతర ఖర్చులు పెరగడంతో పొగాకు ఉత్పత్తి వ్యయం బాగా పెరిగిందని గతానికంటే ఎక్కువ ధర కు కొనుగోలు చేస్తే తప్ప రైతు కోలుకునే పరిస్థితి లేదని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలుగజేసుకొని పొగాకు రైతులకు న్యాయం చేయాలని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వేలంపాటలో రైతు రామ నరేంద్ర, ఇతర రైతులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా రాష్ట్రస్థాయి ఎడ్ల బల ప్రదర్శన

**రెండో క్యాటగిరి ఎడ్ల ప్రదర్శన విజేతలకు బహుమతులు అందజేత**

మార్కాపురం పట్టణం ఎస్వికెపి కాలేజీ ప్రాంగణం నందు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవం సందర్భంగా మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఒంగోలు జాతి వృషభరాజాముల బల ప్రదర్శనలో మొదటి విజేత జూపల్లి ప్రభాకర్‌రెడ్డి కి రూ.70 వేలను మొదటి బహుమతిని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, పఠాన్ హుస్సేన్ ఖాన్, జనసేన నాయకులు బెల్లంకొండ గోపి, పిన్నెబోయిన శ్రీనివాసులు, షేక్ ఖాసిం వలి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, దొడ్డ రవికుమార్, తోట కృష్ణ, కాకర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.













## హనుమంత వాహన సేవలో ఎమ్మెల్యే కందుల





సాంస్కృతిక కార్యక్రమాలు బ్రహ్మాండంగా ఉండబోతున్నాయని, శనివారం జరగబోయే రథోత్సవంలో లక్షమంది భక్తులు పాల్గొంటారని అంచనా వేస్తున్నామన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దయవల్ల మార్కాపురం జిల్లాను అభివృద్ధి బాటలో నడిపిస్తామని, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని, ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్ గా మార్చి సస్యశ్యామలం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి.







# ఎన్‌టిఆర్ వైద్యసేవలను ప్రారంభించిన

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 9)

కందుకూరులోని కోటారెడ్డి నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు డాక్టర్ శివకుమార్‌రెడ్డి, మృదుల దంపతులు, డాక్టర్ సాకేత్‌రెడ్డి, మౌనిక దంపతులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు తరాలుగా స్వర్గీయ డాక్టర్ కోటారెడ్డి కుటుంబం కందుకూరు ప్రాంత ప్రజలకు చక్కటి వైద్య సేవలు అందిస్తోందన్నారు. వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. ఇక ముందు కూడా అధునాతన సేవలు కొనసాగించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పేదల ఆరోగ్యానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా



కందుకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 1200 మందికి సుమారు రూ.10 కోట్లు మంజూరు చేసి ముఖ్యమంత్రి పెద్ద మనసు చాటుకున్నారని తెలిపారు. త్వరలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు ఇన్సూరెన్స్ పాలసీలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురాబోతోందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా కొత్తగా ఏర్పాటు చేసిన అత్యాధునిక కార్పొరేట్ స్థాయి ల్యాబరేటరీని ఎమ్మెల్యే ప్రారంభించారు. డాక్టర్ సాకేత్ మాట్లాడుతూ తమ హాస్పిటల్‌లో ఎన్‌టిఆర్ వైద్యసేవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎప్పటికప్పుడు ఆధునిక టెక్నాలజీతో వైద్యసేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నేతలు ఉన్నం వీరాస్వామి, అల్లం వెంకటేశ్వర్లు, బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, కంద్రా మాల్యాద్రి, కొచ్చెర్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

**వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళీకృష్ణ యాదవ్**

**తలార్లపల్లిలో ఘనంగా 'స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని'**





(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, ఏప్రిల్ 9)

మండల పరిధిలోని తలార్లపల్లి గ్రామంలో నిర్వహించిన 'స్వర్ణ గ్రామ ఆరోగ్య దర్శిని' కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు చెప్పిన మాటను గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సామాన్యుడి ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే గ్రామీణ స్థాయిలో ఇటువంటి శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలకు గర్భం దాల్చిన సమయం నుండి ప్రసవం అయ్యే వరకు, ఆ తర్వాత బిడ్డ ఎదుగుదల వరకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం మరియు వైద్య వసతులను మహిళలు వృద్ధులకు షుగరు బిపి అటువంటి వ్యాధులకు వారు కూడా సద్వినియోగం చేసుకోవాలని మురళి కృష్ణ యాదవ్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. 'జలధార' ప్రాముఖ్యతను మురళి కృష్ణ వివరించారు. రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించుకోవాలని సూచించారు. వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు నియోజకవర్గవ్యాప్తంగా చెరువులు, కుంటల పునరుద్ధరణ ద్వారా జల సంరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని మురళి కృష్ణ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి నలబోలు రవిచంద్ర, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి, స్థానిక నాయకులు గర్నెపూడి యేసు రత్నం, మాదాల ఎలమంద, సచివాలయ మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొని ప్రజలకు వైద్య పరీక్షలపై అవగాహన కల్పించారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జున కర్గే

## దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేవైఎం నాయకులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం ప్రకాశం జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు సింగోతు రాజేష్ వర్మ ఆధ్వర్యంలో అద్దంకి బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టి మల్లికార్జున కర్గే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ వర్మ మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా అస్సాంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖార్గే మాట్లాడుతూ దేశంలో ఉన్న ఆర్ఎస్ఎస్ బిజెపి కార్యకర్తలను విషసర్పాలతో పోల్చడం, అదేవిధంగా ఈ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీలను కూడా బిజెపి అణచివేస్తుందని చెప్పడం జరిగిందని చెప్పారు. ఈ దేశంలో ఉన్న ప్రజలందరూ ఆర్ఎస్ఎస్ అంటే ఏంటి బిజెపి పార్టీ అంటే ఏంటో చూశారన్నారు. కనుకనే బిజెపిని దేశంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి తీసుకొచ్చారు అత్యధిక రాష్ట్రాల్లోనూ బిజెపి అధికారంలో ఉంది అది సహించలేక కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనే భారత్ మాతకు జై అన్న చరిత్ర లేదు కాంగ్రెస్ పార్టీ ఏ రాష్ట్రంలో ఉన్నా కానీ ఇలాంటి విభజన రాజకీయ కుట్రాలకే పాల్పడుతుందని తెలియజేయడం జరిగిందన్నారు. నమాజ్ జరిగే టైంలో విష సర్పాలు వస్తే నమాజ్ ఆపేసి విసర్పాల్ని చంపాలని అలానే బిజెపి కార్యకర్తలను విషసర్పాలతో పోల్చడం అత్యంత దుర్మార్గమని రాజేష్ అన్నారు. ఇటువంటి మత విద్వేష కార్యక్రమాలు కాంగ్రెస్ పెట్టింది పేరు ప్రజలందరికీ తెలిసిందేనన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఇకనైనా మానుకోకపోతే భవిష్యత్తులో భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీసులన్నిటిని ముట్టడించడం జరుగుతుందని బీజేవైఎం ప్రకాశం జిల్లా అధ్యక్షుడు శింగోతు రాజేష్ వర్మ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ నాగ శేషులు జిల్లా కార్యదర్శి మనోజ్ షేర్మా సోషల్ మీడియా కన్వీనర్ అంకసాయి టౌన్ ప్రెసిడెంట్ సాయి, అజయ్, చైతన్య, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.







# నూతన తహశీల్దార్‌కు సత్కారం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 9)

మండలానికి నూతనంగా వచ్చిన తాశిల్దార్ రవిశంకర్‌ని గురువారం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి మర్రిబోయిన వెంకయ్య , మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కత్తి కొండయ్య, సీనియర్ నాయకులు శాతల భాస్కరరావు, ఆర్గనైజర్ సెక్రెటరీ కరేటి గోపాల్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కత్తి శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## కరేడు పీహెచ్‌సీ లో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 9)

ఉలవపాడు మండల పరిధిలోని కరేడు పి హెచ్ సి కి సంబంధించిన అంగన్వాడి సెంటర్స్ అనగా కరేడు, ఉలవపాడు 8 సెంటర్స్ పరిధిలోని గర్భవతులకు పిహెచ్ సి నందు గురువారం మెడికల్ ఆఫీసర్ శ్రీజ రెడ్డి చెకప్ చేసి వారికి ఆరోగ్య సూత్రాలు, వివరించడం జరిగింది. అదే విధంగా సిడిపిఓ మాధవి లత మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలు , ఆహారం, మెదడు అభివృద్ధి 0.2 సంవత్సరాల వరకు జరుగుతుందని తెలియజేశారు. పోషణ అభియాన్ లో భాగంగా సూపర్వైజర్స్ అయినటువంటి కె రమాదేవి, ఎం నాగలక్ష్మి సీజనల్‌లో దొరికే ఫ్రూట్స్, కాలుష్యం, ఐరన్ వినియోగం, జంక్ ఫుడ్స్ గురించి సాఫ్ట్ డ్రింక్స్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఏడబ్ల్యుడబ్ల్యుఎస్, హెల్త్ సూపర్‌వైజర్లు, పిహెచ్ఓ, పిహెచ్ఎన్‌లు పాల్గొన్నారు.

## జనాభా గణన శిక్షణా తరగతులు నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 9)

మండల కేంద్రమైన ఉలవపాడు గవర్నమెంటు హై స్కూల్ నందు గురువారం జన గణన-2027 లో భాగంగా మొదటి బ్యాచ్ ఎనిమిరేటర్లు మరియు సూపర్వైజర్ లకు ఇండ్ల జాబితా గణన పై శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెన్సస్ చార్జి ఆఫీసర్ అయిన తహశీల్దార్ ఏవి రవి శంకర్, మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు పి వెంకట రమణయ్య, పివి రత్నం , శిక్షణకు హాజరైన ఎనిమిరేటర్లు, సూపర్వైజర్‌లకు సూచనలు అందించి సకాలంలో గణన పూర్తి చేయాల్సిందిగా తెలిపారు. సెన్సస్ ఆఫ్ ఇండియా వారి షెడ్యూల్ ప్రకారం శిక్షణా తరగతులు ఉదయం, మధ్యాహ్నం ఫీల్డ్ ట్రైనర్‌లు పున్నేపల్లి శ్రీనివాసులు, షేక్ బాబ్జీ ఎనిమిరేటర్లకు, సూపర్వైజర్లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎనిమిరేటర్లు, సూపర్వైజర్‌లు యొక్క విధి విధానాలు, హెచ్ఎల్ఓ యాప్ గురించి వివరించారు.

## అట్టహాసంగా ముత్తుముల క్రిష్ణ కిషోర్ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఏప్రిల్ 9)

పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సోదరుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిషోర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ నలు మూలల నుండి అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, వచ్చి కేక్ కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మండల దేవాలయాల్లో పుట్టిన రోజు సందర్భంగా క్రిష్ణ కిషోర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు ఒకరినొకరు కేక్, సీట్లు, పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా పేద విద్యార్థుల కోసం పుస్తకాలు, పెన్నులు బహుకరించారు. మీడియా, పత్రిక సోదరులు, ప్రముఖులందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి వేడుకలో మరెన్నో జరుపుకోవాలని, భగవంతుడిని ప్రార్థిస్తూ తెలుగుదేశం పార్టీ కార్యాలయం అంతా పండుగ వాతావరణంలా పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విట్టా రవి, శివపురం మురళీకృష్ణ, మండ్లా రంగనాయకులు, తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంబేద్కర్ ఆశయాలు నేటి యువతకు ఆదర్శం కావాలి

### సీఐ మేడ శ్రీనివాసరావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)
ప్రకాశం జిల్లా జై భీమ్ ఫౌండేషన్ యూత్ ఆధ్వర్యంలో ఒంగోలు కర్నూల్ రోడ్ లోని శ్రీరామ్ ఒలింపియాడ్ స్కూల్ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని అంబేద్కర్ జీవిత చరిత్ర మీద స్కూల్ లెవెల్ స్టూడెంట్స్ కి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ లో 800మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా జరిగిన సభకు జై భీమ్ యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిక్కాల కిరణ్ కుమార్ అధ్యక్షత వహించిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒంగోలు టూ టౌన్ సీఐ మేడ శ్రీనివాసరావు మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకూడదని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా నేటి యువత చదువులో బాగా రాణించాలని ఎన్ని అడ్డంకులు వచ్చిన పెద్ద చదువులు చదివి దేశానికే రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ నేటి యువత ఆయన్ని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో బాగా రాణించాలని తెలిపారు. ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం నేటి విద్యార్థులు తెలుసుకోవాలని, ఈ రోజు జై భీమ్ యూత్ ఫౌండేషన్ అంబేద్కర్ జీవితం మీద టాలెంట్ టెస్ట్ నిర్వహించడం విద్యార్థుల్లో సుజనాత్మక శక్తి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ స్కూల్స్ అధినేత శ్రీరాములరెడ్డి, అసిస్ట్ డిప్యూటీ డైరెక్టర్ వద్దేంపూడి సుజాతరావు, ఏజే సొల్యూషన్ డైరెక్టర్ ప్రియ, సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ షేక్ సర్దార్ భాష, శ్రీరామ్ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపల్ బిందు మొల్, జై భీమ్ ఫౌండేషన్ యూత్ సెక్రటరీ కొంగాల రాజేష్, తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

## అంగన్వాడీలకు యిచ్చే వేతనాలలో కోతవిధింపు తగదు

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఏప్రిల్ 9)
అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని వేతనాలను పెంచాలని, గ్రాట్యుటీకి నిబంధనలు రూపొందించి అమలు చేయాలని, అంగన్వాడి హెల్పర్ల ప్రమోషన్ల కొరకు ఇచ్చిన జీవో నెం.5 ను రద్దు చేయాలని ఫిబ్రవరి 27 నుండి మార్చి 2 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహించామని, ఈ ఆందోళన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై నిర్బంధం ప్రయోగించడం, అంగన్వాడీలకు ఇచ్చే వేతనాలలో కార్యకర్తలకు 11,500 గాను 9875 ను, హెల్పర్లకు 7,000 గాను 6,250 మాత్రమే ఇచ్చి, మిగతావి కోత విధించిందని పేర్కొన్నారు.మార్చి 2మాత్రమే సెలవు పెట్టి విజయ వాడలో జరిగే ఆందోళనలో పాల్గొన్నారని, మిగతా రోజులలో డ్యూటీ చేస్తూ, ఆందోళనలను చేసామని తెలిపారు. డ్యూటీ చేసిన రోజులలో కూడా వేతనాలలో కోత విధించడం సరైనది కాదని ప్రభుత్వాన్ని, ఐసిడిఎస్ ఉన్నతాధికారులను హెచ్చరించారు. ఎన్నికలకు ముందు అంగన్వాడీలు సమ్మె చేస్తుంటే, ఆసమ్మె శిబిరాల వద్దకు వచ్చి మీకు న్యాయం చేస్తాం, మీ వేతనాలు పెంచుతామని చెప్పిన తెలుగుదేశం నాయకుల హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం హయాంలో 42 రోజులు సమ్మె చేస్తే, సమ్మె కాలానికి వేతనాలైనా చెల్లించారని, ఈ ప్రభుత్వ హయాంలో ఆందోళన చేస్తుంటే ఆందోళనలకు వెళ్లకుండా అంగన్వాడీలను అడ్డగించడం, దమనకాండ చేయటం, వేతనాలలో కోత విధించడం వంటి పద్ధతులతో అంగన్వాడీలను బెదిరించాలని అనుకోవటం అవివేకమని పేర్కొన్నారు. కోత విధించిన వేతనాలను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనకు వెనకాడబోమని హెచ్చరించారు. ఈనెల 15న ఒంగోలులో జరిగే జిల్లా మహాసభకు జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలు తరలిరావాలని కోరారు. 14న శ్రామిక మహిళ జిల్లా సదస్సుకు జిల్లాలోని శ్రామిక మహిళలందరూ హాజరుకావాలని కోరారు. ఈనెల 17,18,19 తేదీలలో నంద్యాలలో జరిగే సిఐటియు 17వ రాష్ట్ర మహాసభల్లో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి, ఉద్యమాల రూపకల్పన చేస్తామని,ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సిఐటియు ఉలవపాడు మండల కమిటీ సమావేశం ఈరోజు సాయంత్రం ఉలవపాడు అంబేద్కర్ నగర్‌లో సిహెచ్ ఇందిరావతి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ పాల్గొని మాట్లాడారు. సమావేశంలో సీఐటీయూ ఆర్‌వీఎస్ఎన్ సత్యనారాయణ, అంగన్వాడి, ఆశా రంగాల నుండి నాళం శ్రీదేవి, ఎస్ గీత, జె ప్రవీణ, కె తిరుపతమ్మ, ఎ మార్తమ్మ, కే సుగుణ కుమారి, ఎం జయమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉలవపాడు పంచాయతీ పరిధిలోని పంచాయతీ కార్మికులు, సిఐటియు సంఘ సభ్యులుగా చేరారు.

# మహిళలపై రాధాకృష్ణ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమైనవే
# ఆంధ్రజ్యోతి రాతలు నీచానికి పరాకాష్ట

**పత్రిక స్వేచ్ఛ పేరుతో రాధాకృష్ణ రాక్షస రాతలు**
**సీఎం, డిప్యూటీ సీఎం ఎందుకు నోరు మెదపటం లేదు**
**ఏబీఎన్ రాధాకృష్ణ బేషరతుగా క్షమాపణ చెప్పాలి**
**మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జి**
**బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్**

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఏప్రిల్ 9)
పత్రికా స్వేచ్ఛ పేరుతో ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ చెత్త రాతలు రాస్తున్నాడని మహిళలను ఉద్దేశించి చేసిన అసభ్యకర వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఏమాత్రం సభ్యత సంస్కారాలు ఉంటే తక్షణమే ఏబీఎన్ రాధాకృష్ణ మహిళలకు క్షమాపణ చెప్పాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. రాధాకృష్ణ జర్నలిజం వృత్తిలో ఉంటూ సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడు తున్నారని వైఎస్ఆర్సిపి నేతలపైన వారి కుటుంబ సభ్యుల పైన సిగ్గులేని వ్యాఖ్యలు చేస్తున్నాడు ఇంత నీచానికి ఒడిగట్టిన రాధాకృష్ణ బేషర తుగా తప్పును అంగీకరించాల్సిం దేనని అన్నారు. స్థానిక పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కు ఏబీఎన్ రాధాకృష్ణ పై ఫిర్యాదును చేశారు. ఈ సందర్భంగా ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ ఏబీఎన్ టెలివిజన్ ఆంధ్ర జ్యోతి పత్రిక అత్యంత ప్రమాదకరమైన జర్నలిజాన్ని ప్రోత్సహిస్తున్నదని వీటికి ఎడిటర్‌గా ఉండి కొత్త పలుకులు పేరుతో చెత్త పలుకులు రాస్తున్న ఏబీఎన్ రాధాకృష్ణ పై మహిళలను అవమానపరిచి అసభ్యంగా అగౌరవం గా వ్యాఖ్యానించడం మహిళల వ్యక్తిత్వా ని కించపరిచే విధంగా ఉందని విమర్శిం చారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించిన మావిగన్ ప్రజలలో మంచి స్పందన రాగానే ఆ చర్చను పక్కదారి పట్టించాలని దురుద్దేశంతో రాధాకృష్ణ డైవర్షన్ పాలిటిక్స్ ప్లే చేస్తూ ఏబీఎన్ రాధాకృష్ణ తప్పుడు రాతలు ప్రచారాలు చేయడమే కాకుండా దూషణలకు దిగుతున్నారు ఈ విధమైన పనికిమాలిన పనులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇటువంటి జుగుప్సాకరమైన వ్యాఖ్యలను ఖండించకపోగా సీఎం, డిప్యూటీ సీఎం కనీసం నోరు కూడా మెదపకుండా ఉన్నారంటే అది వారి పిరికితనానికి పరాకాష్టని అన్నారు. మహిళలపై రాధాకృష్ణ వ్యాఖ్యలు ఉద్దేశపూర్వకమైనవేనని అన్నారు. ఏబీఎన్ ప్లాట్ ఫారమ్ లలో విస్తృతంగా ప్రచారం కావడం వలన ఈ దూషణాత్మక వ్యాఖ్యలు ప్రజల్లో వ్యాప్తి చెంది ప్రజల మధ్య విభేదాలు శాంతిభద్రతలకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున దీనికి కారణమైన ఎడిటర్, మేనేజ్మెంట్,యాంకర్ ఇతర బాధ్యులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయవలసినదిగా కోరుతున్నాము. తప్పుడు భావజాలాన్ని ప్రచారం చేసిన వారిపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, జిల్లా సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్, లింగసముద్రం మండల ఎంపీపీ పెన్నా కృష్ణయ్య,జిల్లా ఉపాధ్యక్షులు బిల్లా రమణయ్య, జిల్లా ఇంటలెక్చువల్ విభాగం అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, కందుకూరు నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు నలమోతు చంద్రమౌళి, నియోజకవర్గ పంచాయతీ రాజ్ అధ్యక్షులు గుత్తా గోపి, నియోజకవర్గ ఐటీ విభాగం అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరు కోటేశ్వరరావు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యరమాల నాగభూషణం, నియోజవర్గ మహిళ అధ్యక్షురాలు తుళ్లూరి ఆదిలక్ష్మి, నియోజకవర్గ అంగన్వాడీ విభాగం అధ్యక్షులు దేవరకొండ ఆదిలక్ష్మి, కందుకూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు కొత్తగొర్ల వసంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# హెచ్‌డిఎఫ్‌సి నూతన బ్రాంచి ప్రారంభం

### ప్రారంభించిన తహశీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఏప్రిల్ 9)
పొదిలి పట్టణంలో హెచ్‌డిఎఫ్‌సి నూతన బ్రాంచ్‌ను తహశీల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, ప్రకాశం జిల్లా హెచ్‌డిఎఫ్‌సి బ్రాంచ్ హెడ్ శ్రీకాంత్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. తొలుత కార్యాలయాన్ని తహశీల్దార్ కృష్ణారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా ఎటిఎం గదిని జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొదిలి బ్రాంచ్ మేనేజర్ తిరుపతిస్వామి, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.







# అధికారుల పనితీరుకు కేపీఐ నిదర్శనం

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఏప్రిల్ 9)
శాఖాపరంగా అధికారుల పనితీరుకు 'కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్' (కేపీఐ)లో సాధించిన పురోగతే నిదర్శనమని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. ప్రాథమిక రంగాలకు సంబంధించి లక్ష్యాలను నిర్దేశించుకోవడం, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించడంపై గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజాబాబు డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పంచాయతీ రాజ్, ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ, పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యుఎస్, విద్యాశాఖ, స్కిల్ డెవెలప్మెంట్ తదితర శాఖలకు సంబంధించి కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అంశాల పై సాధించిన పురోగతి ప్రతిబింబించేలా రాష్ట్ర ప్రభుత్వం శాఖల వారీగా కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌ను నిర్దేశిస్తూ 2026-27 ఆర్థిక సంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాలను గుర్తించే బాధ్యత జిల్లాస్థాయి అధికారులకు కేటాయించిందన్నారు. ఈ నేపథ్యంలో గత ఆర్థిక సంవత్సర లక్ష్యాలు, పురోగతి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ దిశగా మండల స్థాయి లక్ష్యాలను గుర్తించి, స్వర్ణాంధ్ర వెబ్‌సైట్ లో ఈ నెల 19వ తేదీ నాటికి సంబంధిత వెబ్‌సైట్ లో వీటి నమోదు ప్రక్రియను కూడా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ లక్ష్యాల సాధన పై తక్షణమే దృష్టి సారించాలని, తొలి త్రైమాసికం ఎంతో కీలకమని చెప్పారు. శాఖా పరంగా ఉన్న విధులను నిర్వహించడంతో పాటు కేపిఐ విషయంలోనూ ప్రత్యేక లక్ష్యంతో పనిచేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సిపిఓ సుధాకర్‌రెడ్డి, డిపిఓ వెంకటేశ్వరరావు, హౌసింగ్ పిడి శ్రీనివాసప్రసాద్, డిఆర్డిఏ పిడి నారాయణ, డిటిసి సుశీల, డిఎస్ఓ పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# కెవిపిఎస్ సామాజిక చైతన్య బైక్ యాత్రను జయప్రదం చేయండి

## కరపత్రాల ఆవిష్కరణలో వక్తలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సామాజిక చైతన్య బైక్ యాత్రను విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం గురువారం కెవిపిఎస్ జిల్లా కార్యాలయం ఎల్బీజీ భవనం నందు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రఘురామ్ మాట్లాడుతూ ఏప్రిల్ 11 మహాత్మ జ్యోతిబాపూలే జయంతి పురస్కరించుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు జరిగే సామాజిక చైతన్య బైక్ యాత్రను జయప్రదం చేయాలని మొదటగా వారు పిలుపునిచ్చారు, నేటి సమాజంలో దళితులు, పేదలు ఎదుర్కొంటున్న వివక్ష, అంటరానితనం, భూమిలేని పరిస్థితి, గృహ సమస్యలు, నిరుద్యోగం, విద్య మరియు వైద్య రంగాల్లో ఉన్న అసమానతలు రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు ప్రకటించినప్పటికీ, అవి పేదల వద్దకు సక్రమంగా చేరడం లేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో గ్రామాల నుండి పట్టణాల వరకు ప్రజలను చైతన్యవంతం చేసి, వారి హక్కుల కోసం పోరాడే సంకల్పంతో ఈ బైక్ యాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి దళితవాడలో ఉన్న మౌలిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం యాత్ర ప్రధాన లక్ష్యమని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూలి, గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీస వేతనాలు అమలు కాకపోవడం, ఉపాధి హామీ పనుల్లో అవినీతి, కౌలు రైతుల సమస్యలు మరింత తీవ్రమవుతున్నాయని అన్నారు. భూమి, ఉపాధి, గృహం, విద్య వంటి ప్రాథమిక హక్కుల కోసం ప్రజలను సంఘటితం చేయడంలో ఈ బైక్ యాత్ర కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రైతులు, కూలీలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను యాత్ర దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో దళితులపై దాడులు, సామాజిక వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరమని పేర్కొన్నారు. సబ్‌ప్లాన్ నిధుల సరైన వినియోగం జరగడం లేదని, బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలని, దళితులకు ఉచిత విద్య, ఉచిత విద్యుత్, భూమి పంపిణీ వంటి అంశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళా నాయకులు మాట్లాడుతూ, మహిళలపై జరుగుతున్న హింస, అసమాన వేతనాలు, భద్రతా సమస్యలపై కూడా ఈ యాత్రలో ప్రత్యేకంగా చర్చించి, చైతన్యం కల్పించాలని అన్నారు. యువతలో నిరుద్యోగం పెరిగిపోవడం, విద్య పూర్తి చేసినా ఉద్యోగాలు లేకపోవడం వంటి సమస్యలను ఈ యాత్ర ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, వి. మోజేష్ కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వృత్తిదారుల జిల్లా కన్వీనర్ తిరపతయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య, రైతు సంఘం నాయకులు టి. శ్రీకాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె.వి. పిచ్చయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి, ప్రస్తుత కార్యదర్శి సిహెచ్ వినోద్, వీరాస్వామి, ఒంగోలు పట్టణ అభివృద్ధి నాయకులు భగత్ సింగ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. సామాజిక ఉద్యమ కార్యకర్తలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు, మహిళలు, యువత, ప్రజలందరూ ఈ సామాజిక చైతన్య బైక్ యాత్రలో పాల్గొని దానిని జయప్రదం చేయాలని తెలియజేశారు.

# 11న ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

### జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 9)

మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి సందర్భంగా ఈ నెల 11వ తేదీన తర్లుపాడు రోడ్డులోని విద్యుత్ కార్యాలయం వద్ద పూలే విగ్రహానికి పూలమాలలు వేయడం జరుగుతుందని, అదే విధంగా కలెక్టరేట్‌లో ఉత్సవాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# మంగళగిరిలో క్లస్టర్ ట్రైనింగ్ పూర్తి మంత్రి లోకేష్‌ను కలిసిన నేత



(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఏప్రిల్ 9)

బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ కె. రితేష్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ట్రైనింగ్ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న బద్వేల్ మండల క్లస్టర్ ఇన్‌ఛార్జ్ బిజీవేముల రామచంద్రారెడ్డి రాష్ట్ర విద్యుత్, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, క్లస్టర్ స్థాయిలో కార్యకర్తల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు. రితేష్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని రామచంద్రారెడ్డి తెలిపారు.

# జిల్లాలో జనగణన 2027 పటిష్టంగా చేపట్టాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఏప్రిల్ 9)

జిల్లాలో జనగణన-2027 ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్లు పూర్తి అవగాహన కలిగిఉండాలని జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పేర్కొన్నారు. నాగులుప్పలపాడు ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో జనగణన ప్రక్రియ పై ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో గురువారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో జనగణన-2027 ప్రక్రియ పటిష్టంగా చేపట్టేలా ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్లు జనగణన ప్రక్రియ పై పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. ఈ శిక్షణ అనంతరం క్షేత్ర స్థాయిలో పనిచేసి జనగణన ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో తహసిల్దార్, సంబంధిత ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమంత వాహనంపై శ్రీ చెన్నకేశవ స్వామి దర్శనం

### భక్తుల నినాదాలతో మార్మోగిన మాడ వీధులు

### ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు దంపతులు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 9)


శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామివారు హనుమంత వాహనంపై రాముడి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు దంపతులు పాల్గొన్నారు. అద్భుతంగా అలంకరించిన హనుమంత వాహనం పై స్వామివారు రామచంద్రుని రూపంలో వెలుగొందగా, పుష్పాలంకరణలు, విద్యుత్ దీపాలతో వాహనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మాడ వీధుల్లో నిర్వహించిన నాగరోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని "జై శ్రీరామ్", "గోవిందా గోవిందా" నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. సాంప్రదాయ వాద్యాలు, భజనలు, హారతులతో స్వామివారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు విధి విధానాలతో పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారి దర్శనం కోసం క్యూలలో నిలబడి ఆధ్యాత్మిక ఆనందాన్ని అనుభవించారు. ఈ కార్యక్రమనికి కుటుంబ సమేతంగా మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం వైయస్సార్ సిపి ఇంచార్జి అన్న రాంబాబు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 9)



ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా గురువారం మార్కాపురం నూతన జిల్లాలోని మార్కాపురం పట్టణం, దర్శి నియోజకవర్గంలోని దొనకొండ మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటగా ఇటీవల మృతి చెందిన ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు మీర్జా ఉస్మాన్ అలీ కుటుంబ సభ్యులైన మాజీ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ వైసిపి రాష్ట్ర కార్యదర్శి మీర్జాషంషేర్ అలీ, బీఈడీ కళాశాల కరస్పాండెంట్ జాఫర్ కుటుంబ సభ్యులకు





సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య భవన్‌లో జరిగిన కమ్యూనిస్టు యోధుడు చంద్ర రాజేశ్వరరావు 39వ వర్ధంతి సభలో పాల్గొని నివాళులర్పించారు. అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులు నూకాని వెంకటరమణ తల్లి సంస్మరణ సభలో పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ మహబూబ్ వలి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు వి, గోపాల్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, మార్కాపూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, షేక్ ఖాసిం, కేకేసి నాయకులు షేక్ ఇమ్రాన్, షేక్ నాగూర్ భాష, షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# సంబరాల పేరుతో మభ్యపెట్టడం మాని రాజధాని కట్టి చూపండి

## కూటమి సర్కార్ పై జంకె వెంకటరెడ్డి విమర్శ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఏప్రిల్ 9)

రాజధాని కట్టేస్తున్న ప్రపంచం అదిరేలా చేసేస్తున్నామని గత 2014 నుంచి గొప్పలు చెప్పుకొంటూ వస్తున్న చంద్రబాబు సర్కార్ ఇప్పటికీ ఏపీ క్యాపిటల్ అమరాతి పేరుతో సంబరాలు చేసుకొంటూ ప్రజలను ప్రతి రోజూ మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీ మార్కాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి విమర్శించారు. ఏపీ రాజధానిగా అమరావతి ప్రకటించేలా కేంద్రం నుంచి నాడే ఎందుకు అనుమతి తీసుకురాలేదని ప్రశ్నించారు. నాడు కూడా మీరు మద్దతు ఇచ్చిన బీజేపీ సర్కారే కేంద్రంలో ఉంది కదా అని ఆయన ప్రశ్నించారు. ఇన్నాళ్లకు కేంద్రం రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ బిల్లు ఆమోదిస్తే ఇన్నాళ్లుగా కేంద్రంలోని బీజేపీ సర్కార్ చేసిన అన్యాయాన్ని విస్మరించి మోడీ సర్కార్ కు జై కొడుతూ తామేందో సాధించినట్లు చంద్రబాబు ప్రభుత్వం జబ్బులు చార్చుకొంటోందని ఆయన విమర్శలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో తమ తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు తమ అధినేత వైయస్ జగన్ ఏపీ రాజధానికి వ్యతిరేకం అన్నట్లుగా విష ప్రచారం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఏపీ రాష్ట్ర ప్రజలు ఎంతో ఆలోచన గల వారని, త్వరలోనే అమరావతి విషయంలో ఇన్నాళ్లపాటు చంద్రబాబు సర్కార్ చేసిన మోసాన్ని పసిగడతారని ఆయన స్పష్టంచేశారు. అప్పుడు చంద్రబాబు సర్కార్ కు నూకలు చెల్లడం ఖాయమని ఆయన హెచ్చరించారు.

# వెల్ఫేర్ అసిస్టెంట్ పై జిల్లా కలెక్టర్‌కు నివేదిక



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 9)

మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం గ్రామ సచివాలయాన్ని మార్కాపురం తాసిల్దార్ చిరంజీవి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సచివాలయ హాజరు పట్టికలు మరియు ఇతర రికార్డులను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసిస్టెంట్ ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. దీని పై ఆయన జిల్లా కలెక్టర్ విజయ సునీతకు నివేదిక సమర్పించారు.

# గురుకుల పాఠశాలకు ఎంపికైన స్పందన



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఏప్రిల్ 9)

మండలంలోని కొత్త సింగరబొట్ల పాలెం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న పెరికే స్పందన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకులంలో ఉత్తీర్ణత పొంది సింగరాయకొండ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి ప్రవేశం ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా తోటి విద్యార్థులు గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

# జిల్లా కలెక్టరను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నేతలు

## మార్కాపురం జిల్లా ఏర్పాటుకు జరిగిన ఉద్యమాన్ని కలెక్టర్‌కి తెలిపిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సైదా





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఏప్రిల్ 9)

మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం విజయ సునీత ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం కలెక్టరేట్‌లోని ఆమె ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో షేక్ సైదా, ఇతర కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటు కోసం 65 రోజుల పాటు జరిగిన ఉద్యమ ప్రాశిస్త్యాన్ని వివరించారు. అలాగే గతంలో ఈ ప్రాంతంలో పేదల భూములను పెద్దలకు ఆన్లైన్ చేసిన ఇద్దరు ఎమ్మార్వోలు, దాదాపు 12 మంది వీఆర్వోలు సస్పెండ్ అయిన విషయాన్ని కలెక్టర్‌కి వివరించడం జరిగింది. భూ కబ్జాలు జరగకుండా రెవిన్యూ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని, అసంపూర్తిగా ఉన్న షాదిఖానా నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేయాలని, వేసవి అయినందున తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, ఈ ప్రాంత సమస్యలను ముఖ్యమంత్రి దృష్టి తీసుకెళ్లి త్వరితిగతంగా పరిష్కారం అయ్యే విధంగా కృషి



చేయాలని కలెక్టర్‌ని కోరారు. అలాగే ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌ను పట్టణానికి నడిబొడ్డునున్న ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించాలని, ఇప్పుడున్న కలెక్టరేట్ ప్రాంతం పట్టణానికి దూరంగా ఉందని, అనేక మంది వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు అక్కడి నుంచి ఆటోలో రావాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి మంచినీళ్లు కూడా దొరకని పరిస్థితులు ఉన్నందు వల్ల అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని సమస్యలను సావధానంగా విన్న జిల్లా కలెక్టర్ అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు షేక్ మహబూబ్ వలి, మార్కాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సయ్యద్ ఇమ్రాన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు, వీరేపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవయ్య, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ కన్వీనర్ షేక్ ఖాసిం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు షేక్ అల్తాఫ్, కేకేసి నాయకులు షేక్ ఇమ్రాన్, షేక్ నాగురు భాష, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ పై సమీక్ష సమావేశం




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఏప్రిల్ 9)

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ రవీంద్రబాబు ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షన్ పై మెప్మా అధికారులు, సచివాలయ సిబ్బంది, దుకాణాల యజమానులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్వచ్ఛంద కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్పీలు, సచివాలయ సిబ్బంది ప్రజలకు 30 రోజుల కార్యక్రమాలలో భాగంగా తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించాలని అన్నారు. దుకాణాల యజమానులు శానిటేషన్ విషయంలో శ్రద్ధ వహించాలని అన్నారు. ప్రజలకు హోం కంపోస్ట్ పై అవగాహన కల్పించవలసిన బాధ్యత ఆర్పీలు, సచివాలయ సిబ్బందిపై ఉందని అన్నారు. హోమ్ కిచెన్ పై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. అన్ని వార్డులలో శానిటేషన్ పై విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలియజేశారు. అనంతరం పట్టణంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం సత్యవతి, శ్రీలత, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, వ్యాపారస్తులు పాల్గొన్నారు.





# వొకేషనల్ విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, ఏప్రిల్ 9)

బద్వేల్ పరిసర ప్రాంత ప్రజలకు వృత్తి విద్యా కోర్సులను అందుబాటులో ఉంచి విద్యార్థుల భవిషత్తుకు రాచపుడి నాగభూషణం విద్యాసంస్థలు బంగారు బాటలు వేస్తాయని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వి నరసింహారెడ్డి అన్నారు. గురువారం బద్వేల్ నాగభూషణం వొకేషనల్ జూనియర్ కళాశాలలో జరిగిన ఫేర్వెల్ డే సెలబ్రేషన్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వొకేషనల్ విద్యకు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. వొకేషనల్ విద్య అనేది ఒక సేవామార్గమని ప్రజలకు సేవచేసే అవకాశాన్ని విద్యార్థులకు కల్పించినందుకు కళాశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలపాలని బద్వేల్ దివ్య హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ క్రాంతి కుమార్ అన్నారు. విలువలతో కూడిన విద్యే ఒక మంచి వ్యక్తిత్వాన్ని అలవాటు చేస్తుందని, విద్యార్థులకు చదువుతో పాటు ఉన్నత లక్ష్యాలను సాధించడంలో ఈ విలువలు సహాయపడతాయని బద్వేల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిండెంట్ డాక్టర్ యం సుబ్బారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం లో బద్వేల్ సంజీవని హాస్పిటల్ ఎం డి డాక్టర్ వై సరస్వతి, పద్మావతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సంజీవని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి సుమన్, వి మురళీధర్‌రెడ్డి, రాచపుడి నాగభూషణం విద్యాసంస్థల పరిపాల అధికారి రాచపుడి వెంకట సాయి కృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ బాల ఓబులేసు, పారామెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ షాహిన, డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ దేవి, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ అశోక్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ గంగరాజు, సిఈ డాక్టర్ రామసుధ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com